561) శంకరాభరణం

ప॥ ఇంగిత మెఱుగ లేవా యింత జాణవు। పుంగిటిగా నాపెనేల వొరిసేవు నీవు॥

చ॥ నగవె ననుపు నయమె ప్రియము। తెగువే తెలివి దిన దినమూ।
మగువను జూడరాడా మాటాడ సిగ్గువడీని। అగడుసేసి యేల అడిగేవు నీవు॥

చ॥ పిలుపే నిలుపు పెనగుటే తగులు। చలిమే బలిమి సారె సారెకూ।
కలదు యీ చెలియందే గక్కున గుట్టుతోనుంటే। సొలసి యాపెతో నేల సోదించేవు నీవు॥

చ॥ మరులే మచ్చికలూ మనమే మోసము। కరగులే యితవులు కలకాలమూ।
మరలి నిన్నలమేల్మంగ శ్రీవేంకటేశుడ। యిరవై సొలసె నీవింకా నేల సొలసేవు॥